ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## ఫిబ్రవరి వరకు ఎల్‌నినో!

భారత్‌పై తీవ్ర ప్రభావం.. కరువు, భారీ ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4: పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలో ఏర్పడిన ఎల్‌నినో పరిస్థితులు రాబోయే రోజుల్లో మరింత బలపడి, అత్యంత తీవ్రమైన స్థాయికి చేరే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ(డబ్ల్యూఎంవో) తెలిపింది. ఇది వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు కొనసాగనుందని పేర్కొంది. ఫలితంగా వర్షాలు, ఉష్ణోగ్రతలపై ప్రభావం చూపనుందని, కరువు, ఉష్ణోగ్రతలు భారీగా పెరగనున్నాయని, వరదలు సంభవించే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు డబ్ల్యూఎంవో సెక్రటరీ జనరల్ సెలెస్టే సాలో గురువారం ఓ నివేదికలో పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం భారత్‌పై ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కాగా, భారత వాతావరణ విభాగం(ఐఎండీ) సైతం ఎల్‌నినో 2027 ఫిబ్రవరి వరకు కొనసాగనుందని ఇప్పటికే పేర్కొంది.

SATURDAY 05TH SEPTEMBER 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 171 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 05 సెప్టెంబర్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :171 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



# ఇలాగైతే పనులు ఎలా పూర్తవుతాయి?

- హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల పురోగతిపై
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం
- నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- మద్దూరులో డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం
- నేడు కొడంగల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు సీఎం చేతుల మీదుగా అవార్డులు
- నకిరేకల్‌లో నేడు పలు ప్రారంభోత్సవాలు, బహిరంగ సభ

➢ 2వ పేజిలో..



# గగనంలో గూఢచారి

- ఈవోఎస్-05 ప్రయోగం విజయవంతం
- 18.45 నిమిషాల్లోనే కక్ష్యలోకి చేర్చిన జీఎస్ఎల్వీ-ఎఫ్17
- 2 వరుస వైఫల్యాల తర్వాత ఇస్రో విజయం
- భూస్థిర కక్ష్యలోకి ఈవోఎస్-05 శాటిలైట్

సూళ్లూరుపేట, సెప్టెంబరు 4 రెండు వరుస వైఫల్యాల తర్వాత అద్భుత విజయంతో ఇస్రో చరిత్ర సృష్టించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తొలి భూపరిశీలన ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చి సత్తా చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం (షార్) నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా చేపట్టిన ఈవోఎస్-05 ఉపగ్రహ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. గగనతలంలో గూఢచారిగా అభివర్ణిస్తున్న అత్యాధునిక ఉపగ్రహం ఈవోఎ?స-05ను తీసుకుని ఇస్రో 'నాటీ బాయ్' జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు నిప్పులు చిమ్ముతూ నింగిలోకి

➢ మిగతా 2వ పేజిలో..

# కేబినెట్‌లోకి రాములమ్మ..!?

- మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు
- సుముఖంగా ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం!

హైదరాబాద్, సెప్టెంబర్4 తెలంగాణ రాజకీయాల్లో కేబినెట్ పునర్వ్యవస్థీకరణ అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన నేపథ్యంలో ఆమె స్థానంలో మరో మహిళా నేతను కేబినెట్‌లోకి తీసుకునే అవకాశంపై కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్సీ, సినీ నటి విజయశాంతి పేరు తెరపైకి వచ్చింది. ఆమె మంత్రి పదవి కోసం హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో సీతక్క ఒక్కరే మహిళా మంత్రిగా ఉన్నారు. దీంతో సురేఖ స్థానంలో మరో మహిళా నేతకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ తరఫున పలువురు మహిళా ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ.. విజయశాంతికి అవకాశంఇవ్వాలనే ఆలోచన రాష్ట్ర నాయకత్వంలో ఉన్నట్లు తెలుస్తోంది. పాలకుర్తి ఎమ్మెల్యే మమిడాల యశస్వినీ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో ఫైర్‌బ్రాండ్ నేతగా విజయశాంతి గుర్తింపు పొందారు. గతంలో బీఆర్ఎస్‌లో ఎంపీగా పనిచేసిన ఆమెకు ఆ పార్టీ రాజకీయాలు, నేతల వ్యవహారశైలిపై మంచి అవగాహన ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొనే విషయంలో విజయశాంతి వంటి బలమైన వాయిస్ కేబినెట్‌లో ఉంటే పార్టీకి ప్రయోజనం చేకూరుతుందని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వగల నేతగా ఆమెను పరిగణిస్తున్నట్లు సమాచారం. మంత్రి పదవిపై చర్చల నేపథ్యంలో



విజయశాంతి ఢిల్లీకి వెళ్లనున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ పెద్దలను కలిసి తన రాజకీయ భవిష్యత్తు, మంత్రి పదవిపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ విజయశాంతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. పార్టీపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయకుండా.. అప్పుడప్పుడు రాజకీయ అంశాలపై తనదైన శైలిలో

➢ మిగతా 2వ పేజిలో..



# ట్రంప్ దృష్టిలో అగ్రస్థానంలో మోదీ

- అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

న్యూఢిల్లీ, సెప్టెంబర్4 జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని,

➢ మిగతా 2వ పేజిలో..

## రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి



- మల్లికార్జున్ ఖర్గే ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కుల వివక్షకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ పోరాడుతోంది
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, సెప్టెంబర్4 కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేరిపై కుల వివక్షకు పాల్పడిన ఘటనను ప్రశ్నించిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు మాజీ డీసీసీబీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు

➢ మిగతా 2వ పేజిలో..

# ముగ్గురు పిల్లలతో లోయలోకి దూకి రెజ్లర్ ఆత్మహత్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్4 మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లాలో క్రీడా లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసేలా విషాద ఘటన చోటుచేసుకుంది. 'మహారాష్ట్ర టైగ్రెస్'గా పేరొందిన జాతీయ మహిళా రెజ్లర్ అశ్విని మనోహర్ పాల్ తన ముగ్గురు పిల్లలతో కలిసి నల్‌దుర్గ్ కోటపై నుంచి 100 అడుగుల లోతైన లోయలోకి దూకింది. ఈ దారుణ ఘటనలో అశ్విని, ఆమె ఐదేళ్ల కుమారుడు అజింక్యా అక్కడికక్కడే మృతి చెందగా, కవల కుమార్తెలలో క్రాంతి ఆసుపత్రిలో

➢ మిగతా 2వ పేజిలో..

# ఫుకెట్-ఢిల్లీ విమానంలో ప్రమాదం...

## డ్రగ్స్ తీసుకున్న పైలట్‌పై ఎయిరిండియా వేటు



న్యూఢిల్లీ, సెప్టెంబర్4 విమాన ప్రయాణికుల భద్రతను ప్రమాదంలోకి నెట్టిన ఓ పైలట్‌పై ఎయిర్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. మాదకద్రవ్యాల (సైకోయాక్టివ్ సబ్‌స్టాన్స్) పరీక్షలో పాజిటివ్‌గా తేలడంతో పైలట్-ఇన్-కమాండ్ (పీఐసీ)ని తక్షణమే ఉద్యోగం నుంచి తొలగించినట్లు శుక్రవారం ప్రకటించింది. ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలో తీవ్రమైన ఘటన చోటుచేసుకున్న అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఈ విషయం బయటపడింది. భద్రతా నిబంధనల ఉల్లంఘన విషయంలో

➢ మిగతా 2వ పేజిలో..

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి

ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ. దేశంలో కుల వివక్షకు, అంటరానితనానికి, మనిషిని మనిషిగా తక్కువ చేసి చూసే విధానాలకు స్థానం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న సభా ప్రాంగణాన్ని గంగా జలాలతో శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటన తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. ఖర్గే ఒక దళిత నాయకుడు కావడం వల్ల ఆయన పాల్గొన్న ప్రదేశాన్ని శుద్ధి చేయాల్సిన పరిస్థితి వచ్చిందని భావించడం అత్యంత దురదృష్టకరం. ఇది కేవలం ఖర్గే ని అవమానించడం కాదు.. రాజ్యాంగాన్ని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను అవమానించడమే అని షబ్బీర్ అలీ అన్నారు. కులం మనిషి పుట్టుకను నిర్ణయించవచ్చు కానీ అతని గౌరవాన్ని నిర్ణయించదు. ప్రతి భారతీయుడికి ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఉంది. రాజ్యాంగం ఇచ్చిన సమానత్వాన్ని ఎవరూ కాలరాయలేరుఅని అన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గొంతును అక్రమ కేసులతో అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని షబ్బీర్ అలీ ఆరోపించారు. ప్రజల తరఫున ప్రశ్నించడం రాహుల్ గాంధీ హక్కు. ప్రశ్నించే గొంతును కేసులతో భయపెట్టాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత బలంగా ప్రజల మధ్య నిలబడతారు. రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి" అని డిమాండ్ చేశారు. ఖర్గే ని అవమానించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## ముగ్గురు పిల్లలతో లోయలోకి దూకి రెజ్లర్ ఆత్మహత్య

కన్నుమూసింది. మరో చిన్నారి వీరా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడుతోంది. జాతీయ స్థాయిలో 5 స్వర్ణాలు, 6 రజత పతకాలు సాధించిన అశ్విని మృతిపై తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. భర్త, అత్తమామల శారీరక, మానసిక వేధింపుల వల్లే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుందని అశ్విని తండ్రి ఫిర్యాదు చేయడంతో నల్‌దుర్గ్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## ఇలాగైతే పనులు ఎలా పూర్తవుతాయి?

వికారాబాద్, మహబూబ్‌నగర్, కొడంగల్, నల్లగొండ, దుద్యాల, సెప్టెంబరు 4 రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో జరుగుతున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనులను, నారాయణపేట జిల్లా మద్దూరులో జరుగుతున్న డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో భాగంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజనీరింగ్, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపి, పారా మెడికల్ కళాశాలలు, 430 పడకల ఆసుపత్రి, ఇతర భవనాల నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. తాను ఎడ్యుకేషనల్ హబ్‌కు వచ్చి 45 రోజులవుతోందని, కొన్ని నిర్మాణాల పనులు ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే గడువులోగా పనులు ఎలా పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. 2027 మార్చి నాటికి ఎడ్యుకేషనల్ హబ్‌లో అన్ని భవనాల నిర్మాణలు పూర్తయ్యేలా పనుల వేగం పెంచాలని స్పష్టం చేశారు.అలాగే, నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని, వాన నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాన్ని నిశితంగా పరిశీలించారు. ఫిజియోథెరపి భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం అక్కడున్న కార్మికులతో మాట్లాడారు. ఎన్నిరోజుల నుంచి ఇక్కడ ఎంత మంది పని చేస్తున్నారని ఆయన ఆరా తీయగా, వంద మంది పనిచేస్తున్నామని కార్మికులు చెప్పారు. సీఎం వెంట పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు. అలాగే, కొడంగల్ నియోజకవర్గం మద్దూరులో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను పరిశీలించిన సీఎం.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బుతో కొనుగోలు చేసిన భూమిలో సోషల్ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఆ రోజుల్లో తన పిలుపు మేరకు భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చేతులమీదుగా శనివారం పురస్కారాలు అందుకోనున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం తొలిసారిగా కొడంగల్ వేదికగా జరగనుంది. కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం ప్రభుత్వాసుపత్రి, అతిథి గృహం, బాలికల పాఠశాల, స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి.. ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో సీఎం పర్యటిస్తారు. నకిరేకల్‌లో రూ.32కోట్లతో నిర్మించిన 100 పడకల ఆస్పత్రిని ప్రారంభిస్తారు. నకిరేకల్ మండలం కడపర్తిలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు, పబ్లిక్‌స్కూల్ పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత నకిరేకల్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రజావికాస సభలో ముఖ్యమంత్రి మాట్లాడతారు.

# ట్రంప్ దృష్టిలో అగ్రస్థానంలో మోదీ

వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

## కేబినెట్‌లోకి రాములమ్మ..!?

స్పందిస్తూ వస్తున్నారు. దీంతో ఆమెకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే పార్టీకి మరింత బలమైన స్వరం లభిస్తుందని రాష్ట్ర నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. అన్నింటికంటే ఆసక్తికరంగా.. విజయశాంతి కేబినెట్‌లో చేరితే హోంశాఖ కావాలని కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. మరోవైపు కేబినెట్‌లోకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను తీసుకునే అంశం కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కేబినెట్‌లో రెండు ఖాళీలు ఉండగా.. తాజాగా కొండా సురేఖ బర్తరఫ్‌తో మొత్తం ఇద్దరు లేదా ముగ్గురు కొత్త ముఖాలను మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్ మంత్రుల శాఖలను మార్చే అవకాశాలపై కూడా కాంగ్రెస్ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే విజయశాంతికి నిజంగానే మంత్రి పదవి దక్కుతుందా.. దక్కితే ఆమె కోరుకుంటున్న హోంశాఖనే కేటాయిస్తారా.. అనే అంశాలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## ఫుకెట్-ఢిల్లీ విమానంలో ప్రమాదం...

తమది "జీరో-టాలరెన్స్" విధానమని ఎయిర్ ఇండియా ప్రతినిధి స్పష్టం చేశారు. "ఫుకెట్-ఢిల్లీ విమాన పైలట్ మాదకద్రవ్యాల పరీక్షలో పాజిటివ్‌గా తేలారు. భద్రత, ఫిట్‌నెస్ లేదా ఇతర నియంత్రణ నిబంధనల ఉల్లంఘనను ఏమాత్రం సహించబోము. ఈ కారణంగా ఆ పైలట్ సేవలను తక్షణమే రద్దు చేశాం" అని ఆయన తెలిపారు. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక దర్యాప్తు నివేదికను విడుదల చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పైలట్ డ్రగ్స్ టెస్టులో పాజిటివ్‌గా తేలడం తీవ్రమైన ఆందోళన కలిగించే అంశమని, దీనిపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఏఐబీ తన నివేదికలో సిఫారసు చేసింది. వివరాల ప్రకారం, ఆగస్టు 4న 137 మంది ప్రయాణికులు, ఆరుగురు క్యాబిన్ సిబ్బంది, ఇద్దరు పైలట్లతో కలిపి మొత్తం 145 మందితో ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం (ఏఐ-2379) ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. విమానం ఒడిశా గగనతలంలో 36,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తుండగా, దానిలోని మూడు హైడ్రాలిక్ వ్యవస్థలు ఒకేసారి విఫలమయ్యాయి. దీంతో విమానం అదుపుతప్పి ఒక్కసారిగా 372 అడుగులు పైకి వెళ్లి, ఆ తర్వాత 292 అడుగులు కిందికి వచ్చేసింది. ఈ ఘటనలో 20 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది గాయపడ్డారు. ఘటన అనంతరం ఢిల్లీలో ఇద్దరు పైలట్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్రీత్ ఎనలైజర్ పరీక్షలో ఇద్దరికీ నెగెటివ్ రాగా, మాదకద్రవ్యాల పరీక్షలో పీఐసీకి "నాన్-నెగెటివ్" ఫలితం వచ్చింది. అనంతరం నిర్ధారణ కోసం ఇద్దరి రక్త నమూనాలను ల్యాబొరేటరీకి పంపగా, పీఐసీ డ్రగ్స్ తీసుకున్నట్లు మరోసారి నిర్ధారణ అయింది. కో-పైలట్ ఫలితాలు మాత్రం నెగెటివ్‌గా వచ్చాయి. ఈ ఘటనపై సాంకేతిక, ఇతర అంశాలపై ఏఏఐబీ పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగిస్తోంది. విమానం బయలుదేరే ముందు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి సమస్యలు లేవని నివేదిక పేర్కొంది.

# గగనంలో గూఢచారి

దూసుకెళ్లింది. ఉపగ్రహాన్ని నిర్దేశిత సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టింది. బుధవారం రాత్రి 11.25 గంటలకు ప్రారంభమైన 27.30 గంటల కౌంట్‌డౌన్ ముగియగానే నింగిలోకి దూసుకుపోయింది. రాకెట్ తన 3దశలను సునాయాసంగా పూర్తిచేసుకుని 2,367 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని 18.45 నిమిషాల్లో కక్ష్యలో విడిచిపెట్టింది. మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి రాకెట్ గమనాన్ని పర్యవేక్షిస్తున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతమైందని ప్రకటించారు. సహచర శాస్త్రవేత్తలను ఆలింగనం చేసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఇది సమష్టి విజయమని అన్నారు. ఇస్రో చరిత్రలో తొలిసారిగా జియో ఫ్లాట్‌ఫామ్‌పై ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చామన్నారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ. ఎత్తులోని జియోసింక్రనోస్ కక్ష్యలోకి భారత్ పంపిన తొలి భూపరిశీలన ఉపగ్రహం ఇదేనని చెప్పారు. కాగా, గతంలో ఎదురైన వైఫల్యాల తర్వాత లభించిన ఈ అద్భుత విజయం కచ్చితంగా ఇస్రో ఆత్మవిశ్వాసాన్ని పెంచనుంది.

రక్షణ, విపత్తుల నిర్వహణలో గేమ్‌చేంజర్

సరిహద్దుల్లో శత్రు దేశాలు సైనిక స్థావరాలను ఎంత రహస్యంగా దాచినప్పటికీ... వాటిని ఇట్టే పసిగట్టే సత్తా ఈవోఎస్-05 ఉపగ్రహానికి ఉంది. వరదలు, తుఫాన్లు, కార్చిచ్చులు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు పాత చిత్రాలతో పోల్చుకునే పనిలేకుండా.. దాదాపు రియల్ టైమ్‌లో వాటి తీవ్రతను అంచనా వేయవచ్చు. పంటల ఆరోగ్యం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులు, ఖనిజ సంపద తదితర వివరాలను హైపవర్, మల్టీ స్పెక్ట్రల్స్ కెమెరాలు సులువుగా గుర్తిస్తాయి. ఈ ఉపగ్రహం బరువు 2,367 కిలోలు. జీఎస్ఎల్వీ-ఎఫ్17 సాధారణ సామర్థ్యం 2,250 కిలోలు. కానీ.. ఉపగ్రహం బరువు ఎక్కువగా ఉండడంతో దీన్ని ముందుగా సబ్-జీటీవో కక్ష్యలోకి ప్రవేశపెడతారు. అనంతరం ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండించి ప్రొపల్షన్ వ్యవస్థ సాయంతో 31 వేల కి.మీ. నుంచి 36 వేల కి.మీ. ఎత్తులోని నిర్దేశిత భూస్థిర కక్ష్యలోకి తీసుకెళ్తారు.

ఈ సారి మిస్ కాలేదు...

2021 ఆగస్టులో ఇస్రో చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్10 ప్రయోగం విఫలమైంది. దీంతో ఈవోఎస్-03 ఉపగ్రహాన్ని కోల్పోవాల్సి వచ్చింది. అలాగే ఇస్రోకు అత్యంత నమ్మకమైన పీఎస్ఎల్వీ రాకెట్ కూడా ఇటీవల తీవ్రంగా నిరాశపరిచింది. ఈ రాకెట్‌తో 2025, 2026లో చేపట్టిన వరుస ప్రయోగాలు విఫలం కావడంతో ఇస్రో విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే ఈ వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్న ఇస్రో.. ఈసారి ఎలాంటి పొరపాట్లకూ తావులేకుండా జీఎస్ఎల్వీ-ఎఫ్17 ద్వారా ఈవోఎస్-05 ఉపగ్రహ ప్రయోగాన్ని విజయవంతం చేసింది. అంతరిక్ష రంగంలో తన సత్తా ఏమిటో చాటిచెప్పింది.

గగన్‌యాన్ పనులు ముమ్మరం: ఇస్రో చైర్మన్

ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత ప్రయోగాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిర్వహిస్తామని ఇస్రో చైర్మన్ వి నారాయణన్ స్పష్టం చేశారు. జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయం తర్వాత ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ఈ ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని చెప్పారు. ఈ విజయం చరిత్రాత్మకమైనదన్నారు. దాదాపు 8 నెలల తర్వాత ఇస్రోకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో షార్ నుంచి మరో 6 ప్రయోగాలు ఉంటాయన్నారు. అందులో గగన్‌యాన్ మానవ రహిత ప్రయోగం కూడా ఉంటుందన్నారు. ఇప్పటికే షార్‌లో మిషన్ గగన్‌యాన్‌కు సంబంధించిన పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అక్టోబరులో నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగం ఉంటుందన్నారు. షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణం కీలక దశలో ఉందని చెప్పారు. కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ముత్తు చెలియన్, శాటిలైట్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, మిషన్ డైరెక్టర్ థామన్ కురియన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ రాజీవ్, శాస్త్రవేత్తలు ఎంఆర్ రాఘవేంద్ర, దినేశ్ కుమార్ సింగ్, పంకజ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో బృందానికి అభినందనలు: కాంగ్రెస్

ఈవోఎస్-05 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడంపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. భూపరిశీలన ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి పంపిన ఇస్రో బృందాన్ని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ఆ పార్టీ నేత ప్రియాంకా గాంధీ వాద్రా కూడా ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాగా, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఈ విజయాన్ని అభినందిస్తూనే.. అంతరిక్ష రంగంలో మోదీ సర్కారు తీసుకొస్తున్న సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.


దేశం గర్వించే క్షణం: ప్రధాని మోదీ

భారత్ స్వదేశీయంగా తయారు చేసిన తొలి భూపరిశీలన ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశానికి గర్వకారణమైన క్షణమని కొనియాడారు. 'ఇస్రో సాధించిన మరో అద్భుత విజయమిది. భారత అంతరిక్ష రంగ పనితీరు, ఆవిష్కరణలు, పెరుగుతున్న సామర్థ్యాలకు ఈ విజయం నిదర్శనం' అని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత అంతరిక్ష రంగం అసాధారణ కొత్త శిఖరాలను అధిరోహిస్తూనే ఉందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఇస్రో విజయాన్ని కొనియాడారు.

## కోమట్లగూడెం శ్రీ కోదండరామాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణుడి వేషధారణలో చిన్నారులు.. గోపికల కోలాటాలతో సందడి**





మహబూబాబాద్ జిల్లా,/ గంగారం/ ఆగష్టు 4(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను గ్రామస్తులు ఘనంగాశ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకుఘన ఏర్పాట్లుశ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక వేడుకలకు 8 ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలమాలలు, రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు.

ధర్మమే జీవన మార్గం ప్రేమే నిజమైన బలం -శ్రీకృష్ణుడు

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేయనున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, కీర్తనలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రత్యేకంగా చిన్నారుల కోసం శ్రీకృష్ణుడి వేషధారణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గోని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రేమ శాంతి సమానత్వం -శ్రీకృష్ణ సందేశం నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు.

వేడుకల్లో భాగంగా చిన్నారులు కృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గోపికల వేషధారణలో చిన్నారులు కోలాటం ఆడుతూ సందడి చేశారు. ఆటపాటలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.చిన్నారుల రంగురంగుల వేషధారణలు, వారి ఆటపాటలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల కృష్ణుడి వేషాలు, గోపికల కోలాటాలు అందరినీ మురిపించాయి. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు వేడుకల్లో పాల్గొని కృష్ణాష్టమి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను వినియోగించుకోగలరు

- **తహసీల్దార్ ఎం.డి. ముజీబ్**

మద్నూర్ / సెప్టెంబర్ 04 ( అక్షరం న్యూస్ -కామారెడ్డి )



మద్నూర్ తహసీల్దార్ ముజీబ్ ప్రత్యక ఓటరు నమోదు శిబిరాలను వినియెాగించుకోవాలని కోరారు.ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - సర్ ప్రక్రియలో భాగంగా మద్నూర్ మండల పరిధిలో లిప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేసినట్లు అసిస్టెంట్ ఎన్నికల నమోదు అధికారి మరియు తహసీల్దార్ లిఎం.డి. ముజీబ్ గారులి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

శిబిరాలు నిర్వహించే తేదీలు:

తేది 05, 06, 12, 13.ఈ నాలుగు రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ, పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు పని చేస్తాయని ఆయన పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన యువత, పేరు నమోదు కాని వారు, చిరునామా మారినవారు, పేరులో తప్పులు ఉన్నవారు ఈ శిబిరాలకు వచ్చి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. బి. యల్. ఓ లు శిబిరాల వద్ద అందుబాటులో ఉంటారని, ఆధార్ కార్డు, ఫోటో మరియు చిరునామా రుజువులతో రావాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఏ. ఈ. రో డ తహసీల్దార్ ఎం.డి. ముజీబ్ కోరారు.

## ఎస్సీ వసతిగృహ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- **యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకుల మనోజ్.**



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:-

సంక్షేమ వసతిగృహాల్లో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల మనోజ్ డిమాండ్ చేశారు. యుఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వసతిగృహాలను సందర్శించారు. ఇందులో భాగంగా వంగరలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆకుల మనోజ్ మాట్లాడుతూ.. సంక్షేమ వసతిగృహాల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాల్లో సిబ్బంది కొరతతో పాటు రాత్రివేళల్లో విధులు నిర్వహించే వాచ్‌మన్‌లు లేకపోవడం భద్రతాపరమైన సమస్యలకు దారితీస్తోందన్నారు.వంగర ఎస్సీ బాలుర వసతిగృహానికి ప్రహరీ గోడ లేకపోవడంతో చెరువు సమీపం నుంచి విషపురుగులు లోపలికి వస్తున్నాయని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. కిటికీలకు దోమతెరలు విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రి అందుబాటులో లేవన్నారు. విద్యార్థులకు రావాల్సిన మిస్‌కాస్మోటిక్ బిల్లులు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.జిల్లా అధికారులు వసతిగృహాల్లో రాత్రివేళల్లో బస చేసి విద్యార్థుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మనోజ్ సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతులు సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు, మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్ వాసికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:-



మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన డా. అడ్డగట్ల నాగరాజు ప్రతిష్ఠాత్మక ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాలిటెక్నిక్ లెక్చరర్ కేడర్‌లో ఆయన ఈ పురస్కారానికి ఎంపిక కావడం గ్రామస్థుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబరు 5న కొడంగల్‌లో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు.ప్రస్తుతం సిద్దిపేట ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో లెక్చరర్‌గా ఇన్‌చార్జి హెచ్‌వోడీగా నాగరాజు విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానాన్ని అందించడం వినూత్న బోధనా విధానాలను అమలు చేయడం అకాడెమిక్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు.దివంగత అడ్డగట్ల కృష్ణమూర్తి, సరోజ దంపతుల కుమారుడైన నాగరాజు సాధారణ కుటుంబం నుంచి ఉన్నత విద్యను అభ్యసించి సాంకేతిక విద్యారంగంలో రాణిస్తున్నారు. జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఎం.టెక్ పూర్తి చేసిన ఆయన.. హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. 2013లో ఏపీపీఎస్సీ ద్వారా పాలిటెక్నిక్ సేవల్లో చేరినప్పటి నుంచి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.నాగరాజు విజయానికి ఆయన భార్య అక్కెల కృష్ణవేణి ప్రోత్సాహం ఎంతో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె కూడా పాలిటెక్నిక్ లెక్చరర్‌గా సేవలందిస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్‌కుమార్‌తో పాటు గ్రామస్థులు, బంధువులు, శ్రేయోభిలాషులు నాగరాజును అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రతి ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జాగ్రత్తలు పాటించండి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) ఫేజ్--2పై కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్‌లతో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓటర్ల వివరాల పరిశీలన, ప్రజలకు అందించాల్సిన సహకారంపై చర్చించారు.ప్రతి ఓటు కీలకమని, అర్హులైన ఏ ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంచార్జ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ, ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని రాజ్ ఠాకూర్ సూచించారు. సవరణ ప్రక్రియలో ప్రతి దశను బాధ్యతగా పర్యవేక్షిస్తూ, అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, ఎస్ఐఆర్ ఇంచార్జ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాం మండల అభివృద్ధిపై సమీక్ష



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: అంతర్గాం మండలంలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, మౌలిక వసతులపై శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో చర్చించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి అంశాలను సమీక్షించారు.మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పెండింగ్‌లో ఉన్న పనులపై సమావేశంలో చర్చించారు. గ్రామాల వారీగా ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## ఓటరు నమోదు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి తహసీల్దార్ రంజిత్ కుమార్

మద్నూర్ / సెప్టెంబర్ 04 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )




డోంగ్లీ మండల అర్హులైన ఓటర్ల నమోదు కొరకు శిబిరం నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ రంజిత్ కుమార్ తెలిపారు. తేది 05 ( శనివారం ), 06 ( ఆదివారం ), 12, 13 తేదీలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల గ్రామ పంచాయతీ ఆవరణలో, జన సమూహాలు తిరిగే చోట ప్రత్యక ఓటర్ నమోదు శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్ కిట్ లో ఫారం 6,7,8 అందజేయడం జరుగుతుంది. కావున గ్రామాలలో గ్రామ ప్రజలకు పంచాయతీ ద్వారా అవగాహన కల్పించి బి. యల్. ఓ. లు ఈ షెడ్యూల్ ను అమలు చేయగలరని కోరారు.

## మడేలేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: గోదావరిఖని 7వ డివిజన్ పరిధిలో శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయ ప్రారంభోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా శాసనసభ్యుడు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారిని దర్శించుకుని, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భక్తికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. మడేలేశ్వర స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే పవిత్ర స్థలంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్వాహకులకు, స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, ఉప మేయర్ పాతపల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ రమాదేవి శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రఘునాథపల్లి లో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 04: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలను కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు వెల్ది క్రాస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు మోటారు సైకిల్ ర్యాలీని నిర్వహించి అనంతరం బాణాసంచాలు కాల్చి.. కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠం వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్నలను పొందింది అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కోళ్ల రవి, నామాల బుచ్చయ్య, లింగాజీ, లోనే శ్రావణ్ కుమార్, కొలిపాక మల్లేష్, వల్లాల అశోక్, మహమ్మద్ భాష మియా, పర్శ సిద్దేశ్, ఇబ్రహీం పాషా, రంగోజు ఈశ్వరయ్య, బాల్నే పరుశరాములు, కావటి భాస్కర్, సింగిరెడ్డి శ్రీనివాస్, కడారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌జీ--1 ఏరియా స్పోర్ట్స్ కమిటీ నియామకం

- **కోఆర్డినేటర్ గాండ్ల రాజయ్య**



జ్యోతి నగర్ ఎన్టిపిసి, సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: సింగరేణి రామగుండం ఏరియా--1లో 2026--27 సంవత్సరానికి వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ కమిటీని నియమించారు.కమిటీ అధ్యక్షులుగా జీఎం డి. లలిత్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా కె. చంద్రశేఖర్, చీఫ్ కో-ఆర్డినేటర్‌గా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, గౌరవ కార్యదర్శిగా గుర్రం హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం. నరేందర్ రెడ్డి, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్‌గా గండ్ల రాజయ్య నియమితులయ్యారు.కబడ్డీ, ఫుట్‌బాల్, హాకీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, చెస్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, స్విమ్మింగ్ తదితర క్రీడలకు కెప్టెన్లను కూడా నియమించారు.ఆర్‌జీ--1 ఏరియాలో క్రీడలను మరింత ప్రోత్సహించి, క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో రామ్మూర్తి, రమేష్‌లకు ఘన సన్మానం




జ్యోతినగర్, ఎన్టీపీసీ: గోదావరిఖని మాల సంఘం రామగుండం ఆధ్వర్యంలో సింగరేణి కార్మిక సంఘం నాయకుడు, మాదాసి రామ్మూర్తికి పదవీ విరమణ సందర్భంగా, తెలంగాణ ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కత్తెరమల్ల రమేష్‌కు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మనుషులు అభివృద్ధి చెందాలని, నిజాయితీగా జీవించాలని తన కలం, గళం ద్వారా ప్రజలను చైతన్యపరుస్తున్న రామ్మూర్తి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ఉద్యోగంలో కొనసాగుతూనే సాహిత్యం, సామాజిక సేవ తదితర రంగాల్లో సమయం కేటాయించి రాణించడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం ప్రజా చైతన్యానికి మరింత సమయం కేటాయించి సమాజాన్ని మంచి దిశలో నడిపించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కత్తెరమల్ల రమేష్ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు మాజీ కార్పొరేటర్‌గా ప్రజలకు సేవలందించారని వక్తలు పేర్కొన్నారు. ఒకసారి ఎన్టీపీసీ కార్పొరేటర్‌గా ఎన్నికై అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులు గెలుచుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మాలెం మధు, కార్పొరేషన్ అధ్యక్షుడు సొగ్గాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, ఉపాధ్యక్షుడు దాసరి రామస్వామి, అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి, కోశాధికారి నంది నరేష్, సలహాదారులు దేవా వెంకటేశం, పిట్టల వెంకటి, కార్యదర్శులు నూకల మొండి, అందుగుల లింగయ్య, దాసరి కృష్ణయ్య, జన విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మణరావు, బృందం ప్రధాన కార్యదర్శి అందుగుల రాజేష్, మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్, బక్కి కిషన్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి రామ్కీ శ్రావణ్, దెబ్బేట కమలాకర్, తోటి చెర్ల రత్నాకర్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూజారి పిల్లల చదువుకు వాసవ్యన్ ఫౌండేషన్ అండ



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో నూతనంగా ప్రారంభమైన వాసవ్యన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ తన తొలి సేవా కార్యక్రమాన్ని శ్రీ వాసవీమాత ఆలయ ప్రాంగణంలో నిర్వహించింది. ఇందులో భాగంగా స్థానిక శ్రీరామ విద్యానికేతన్ పాఠశాలలో 8, 9వ తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు ఒక విద్యా సంవత్సరానికి సరిపడే పాఠశాల ఫీజును ఫౌండేషన్ పూర్తిగా చెల్లించింది. విద్యార్థుల్లో ఒకరి తండ్రి శ్రీ వాసవీమాత ఆలయంలో పూజారిగా సేవలందిస్తుండటం విశేషం.శుక్రవారం మధ్యాహ్నం అమ్మవారి సన్నిధిలో ఫౌండేషన్ ప్రతినిధులు ఫీజు రసీదులను పూజారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం, ఆర్థిక ఇబ్బందులు వారి చదువుకు అడ్డంకిగా మారకుండా అండగా నిలవడం ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తొలి సేవా కార్యక్రమంతో ప్రారంభమైన ఈ ప్రయాణంలో భవిష్యత్తులో మరిన్ని విద్యా, సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ఆలయ నిర్వాహకులు, పురోహితులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి





- **ఎమ్మెల్యే కాంతారావు**

మద్నూర్ / సెప్టెంబర్ 04 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా జుక్కల్ కేంరాజ్ కల్లాలి వద్దా జరిగినటువంటి బస్సు ప్రమాదం లో బస్సు డ్రైవర్ మృతి చెందటం జరిగింది. బస్సులో ఉన్నటువంటి 13 మంది ప్యాసింజర్ లకు గాయాలు కావడం తో బిచ్కుంద కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి బాధితులను తీసుకోవెళ్లడం జరిగింది. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు కు బస్సు ప్రమాద సంఘటన విషయం తెలియగానే కామారెడ్డి నుండి నేరుగా బిచ్చుకుందా ప్రభుత్వ ఆసుపత్రి కి చేర్కొని ప్రమాదాలు కలిగిన వారిని పరామర్శించడం జరిగింది. వైద్యులకు మెరుగైన వైద్యం అందించలాని కోరారు. జుక్కల్ చౌరస్తాలో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో మొత్తం 13 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 12 మంది గాయపడ్డారు.గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఆసుపత్రి నుండి నేరుగా బస్సు ప్రమాద సంఘటనకు చేర్కొని ప్రమాద విషయాలు, బస్సు ప్రమాదం యొక్క విషయాలు తెలుసుకోవడం జరిగింది.



# కళ్యాణలక్ష్మి కింద 'తులం బంగారం' ఇవ్వాల్సిందే!





- **కాంగ్రెస్ నాయకులకు పెళ్లి పిలుపులు బంద్ చేయాలి**
- **ఎన్నికల హామీలు అమలు చేసే వరకు వదిలేది లేదు**
- **మహిళల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిక**
- **మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు వదిలేది లేదని, కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా ప్రకటించిన లక్షా నూట పదహార్ల ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం ఇచ్చే వరకు కాంగ్రెస్ నాయకులను కల్యాణ వేదికలపైకి రానివ్వవద్దని రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మూల విజయారెడ్డి నేతృత్వంలో కార్యక్రమాలు నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యానికి నిరసనగా గోదావరిఖని చౌరస్తాలో భారీ ఎత్తున వంటా-వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసనలో కోరుకంటి చందర్ హాజరయ్యారు. చౌరస్తా నుంచి ర్యాలీ నిర్వహించారు. రోడ్లపైనే వంట మార్పు నిర్వహించి భోజనాలు చేశారు. అనంతరం వృద్ధులు వికలాంగులు మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ పాలనపై నిరసనగా మహిళ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చందర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి 33 నెలలు గడిచినా ఇచ్చింది లేదని, ఒక్కో మహిళకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకంగా రూ. 82,500 బాకీ పడిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే పింఛన్లు పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వితంతుల పెన్షన్ మరియు వికలాంగుల పెన్షన్ పెంచుతామని మాట ఇచ్చి ప్రజలను ఘోరంగా మోసం చేసిందని మండిపడ్డారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రతి వార్డు, గ్రామంలో జరిగే ఆడపిల్లల పెళ్లిళ్లకు కాంగ్రెస్ నాయకులను పిలవడం తక్షణమే బంద్ చేయాలని ఆయన సూచించారు. కళ్యాణలక్ష్మి కింద రావాల్సిన తులం బంగారం ఇస్తేనే వారిని పెళ్లిళ్లకు ఆహ్వానించాలని, లేకపోతే నిలదీయాలని పిలుపునిస్తూ సభ ముఖంగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే మహిళలకు సరైన గౌరవం దక్కిందని, కేసీఆర్ కిట్ మరియు కళ్యాణలక్ష్మి పథకాలు పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలిచాయని చందర్ గుర్తుచేశారు. కానీ ప్రస్తుత పాలనలో ఉచిత స్కూటర్లు, తులం బంగారం, రూ. 2,500 ఆర్థిక సాయం, పెన్షన్ల పెంపు వంటి పథకాలన్నీ కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు, పింఛనుదారులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మూల విజయారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ నిరసన సభలో పాల్గొన్న బిఆర్ఎస్ మహిళా నేతలు, కార్యకర్తలు చేతులెత్తి ఈ తీర్మానానికి పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ హరినాథ్, నడిపెల్లి మురళీధర్ రావు, హరీష్ రెడ్డి, మూల విజయారెడ్డి, మహేష్, కర్క పద్మజ, రమేష్, కిషన్ రెడ్డి, నారాయణ, మేకల సమ్మన్న,తస్నీమ్ భాను, అనుముల కళావతి, పర్ష స్వాతి, బోడకుంట వెంకటలక్ష్మి, శాంతిలక్ష్మి, కృష్ణవేణి, రంగు దుర్గాప్రసాద్, కంకల దేవేందర్,ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నిజాముద్దీన్, బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సికింద్రాబాద్--సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య కొత్త రైలు సేవలు

- **ప్రయాణికుల సౌకర్యం కోసం ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవ**

జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ : సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు కొత్త రైలు సేవలు ప్రారంభమయ్యాయి. దీంతో పెద్దపల్లి పార్లమెంట్ పరిధితో పాటు మంచిర్యాల, ఆసిఫాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రాంతాల ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది.ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు స్థానిక రైలు నడపాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సంబంధిత రైల్వే అధికారులతోనూ ఈ అంశంపై చర్చించారు. ఎంపీ విజ్ఞప్తికి స్పందించిన రైల్వే శాఖ తాజాగా రైలు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

రైలు నంబరు 07235 సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వైపు, 07236 సిర్పూర్ కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు నడవనున్నాయి. కొత్త రైలు సేవలతో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇతర ప్రయాణికులకు ప్రతిరోజూ రాకపోకలు సాగించేందుకు ఎంతో ప్రయోజనం కలగనుంది.ప్రజల అవసరాన్ని గుర్తించి రైల్వే శాఖతో సమన్వయం చేసి రైలు సేవలను అందుబాటులోకి తీసుకురావడంపై తక్షణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ అను మాస శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.



## ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలిని కలిసిన జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అజీమ్



మద్నూర్ / సెప్టెంబర్ 04 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షుడు అజీమ్ ( లాల ) రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ని మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. శుక్రవారం రోజున కామారెడ్డి కేంద్రంలో షబ్బీర్ అలిని కలిసి మైనారిటీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం కొరకు పలు సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. జిల్లా మైనారిటీ అధ్యక్ష్యుడిగా ఎన్నికైన అజీమ్ ను ప్రభుత్వ సలహాదారుడు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ అతని కుమారునికి శాలువా, పుష్ప గుచ్చం అందించి వారి యొక్క దీవెనలను పొందటం జరిగింది. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు ఇంటింటికి గడప గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన విధానం ను తెలియ జేసీ కాంగ్రెస్ పార్టీని పునర్ బలం కల్పించుదాం అని తెలిపారు. మైనారిటీ సంక్షేమం కొరకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని అజీమ్ లాల తెలిపారు. మైనారిటీ జిల్లా అధ్యక్షుడు అజీమ్ తో పాటు, జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు మల్లికార్జున్, మొహమ్మద్ ఇల్యాస్, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బు, జుక్కల్ యుత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు లోకండె గంగాధర్ తదితరులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటీ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాంతారావు




మద్నూర్ / సెప్టెంబర్ 04 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ గారిపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే కాంతారావు డిమాండ్ చేశారు.కుల వివక్షకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దళితుల గౌరవం మరియు రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ , కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , భాస్కర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అజీమ్ ( లాల ) , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సీఐ వేణును సన్మానించిన మాజీ సర్పంచ్ మల్లారెడ్డి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబర్ 04: రఘునాథపల్లి రూరల్ సర్కిల్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి. వేణును వెల్ది మాజీసర్పంచ్, పెండ్లి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ జి. వేణును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రఘునాథపల్లి రూరల్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజలు, పోలీసుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్ కమీషనర్ డిప్యూటీ చైర్మన్ లింగంపల్లి ప్రభాకర్, దిలీప్ కుమార్ రెడ్డి మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సత్తయ్య, గోనె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు....





- నేటి మారుతున్న కాలానికి అనుగుణంగా నాటి ఉపాధ్యాయులు మారాలి.
- విశ్వ భారతి విద్యా సంస్థల అధినేత బంధారపు యాదగిరి గౌడ్.

జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి విశ్వభారతి హై స్కూల్లో విశ్వ భారతి ,నవోదయ ,సెయింట్ జోసెఫ్, డ్రీమ్ క్రాఫ్ట్ స్కూల్స్ యొక్క టీచర్స్ డే కార్యక్రమాలు అడ్వాన్స్ గా ఈ రోజు జరిగాయి, ఈ కార్యక్రమంలో సంవత్సరం పాటు హార్డ్ వర్క్ చేసిన మంచి ఫలితాలు అందించిన మంచి ఉత్తమ ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డు అందించారు. వివిధ కేటగిరీలలో సేవలు అందించిన వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు జరిగింది ఇందులో రాజశ్రీ, సౌజన్య ,రాశి, రాజ్యలక్ష్మి ,శ్యామల ,మార్గరెట్, సునీత ,బి సీను, మొదలగువారు ఉన్నారు ఈ కార్యక్రమము చైర్మన్ యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ నోయల్ జోసెఫ్ ఆశా జోసెఫ్ చేతుల మీదుగా జరిగింది . ఈ కార్యక్రమమానికి అన్ని పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు హాజరయ్యారుచైర్మన్ బంగారపు యాదగిరిగుట్ట మాట్లాడుతూ ఉపాధ్యాయులే దేశానికి వెన్నెముకలని ఉపాధ్యాయులు చేతుల్లోనే ఈ తరం భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని మంచి అలవాట్లను మంచి ఆలోచనను ఈ సమాజానికి అందించాలని కోరారు. హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్ మాట్లాడుతూ ఈతరం విద్యార్థులకు అనుగుణంగా నాటితరం ఉపాధ్యాయులు మారాలని, కంప్యూటర్ సాంకేతిక యుగానికి అందుబాటుగా మనం కూడా నేర్చుకుంటూ నేర్పించాలని ఈ రోజుల్లో మనం అప్డేట్ అయితేనే విద్యార్థికి సరైన విద్య అందించే అవకాశాలు ఉంటాయని తెలిపారు.

## ఎల్కలపల్లి గేట్‌లో ఇంటింటికీ మంచినీటి నల్లా కనెక్షన్లు






- రామగుండం అభివృద్ధికి వందల కోట్లతో పనులు.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

జ్యోతినగర్, ఎన్టీపీసీ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాతర కొనసాగుతోందని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ కొలువుదీరి, ఎమ్మెల్యేగా ఎన్నికై 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్‌లోని ఎల్కలపల్లి గేట్, ఎఫ్‌సీఐ విలీన గ్రామ ప్రాంతాల్లో ఇంటింటికీ మంచినీటి నల్లా కనెక్షన్లను ప్రారంభించారు. కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, నగర మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో నూతన రోడ్లు, మధ్యవీధి విద్యుత్ దీపాలు, వాణిజ్య సముదాయాలు, ఆలయాల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, 3ఐ800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌కు బదులుగా 1ఐ800 మెగావాట్ల మరో కొత్త ప్లాంట్ నిర్మాణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు.ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన వీర్లపల్లి వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, త్వరలో ఉచిత ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 40 ఏళ్ల క్రితం నాటి మురుగునీటి పారుదల వ్యవస్థను గత పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, త్వరలోనే ఈ ప్రాంతంలో విశాలమైన రోడ్లు, భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, పూర్తిస్థాయి డ్రైనేజీ నిర్మిస్తామని తెలిపారు.లక్ష్మీపురం గేట్ నుంచి మంథని రోడ్డు సబితం వరకు త్వరలోనే ద్వంద్వ రహదారి నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం నూతన మంచినీటి పైప్‌లైన్, ఇంటింటికీ నల్లా కనెక్షన్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు, మహిళలు, 21వ డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెనూర్ గ్రామంలో దొంగల హల్ చల్ భయందనలో గ్రామస్థులు



మద్నూర్ / సెప్టెంబర్ 04 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మండలంపై దొంగలు హల్ చల్ చేయడం జరిగింది. గ్రామస్థుల వివరాల ప్రకారం గురువారం రోజున సుమారు 4 ఇండ్లలో దొంగలు హల్ చల్ చేసి దోసినంత దోసుకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ఒక రిటైర్ ఉపాద్యాయుడు, ఒక కండక్టర్, మరియు ఇంకా రెండు ఇండ్లలో దొంగలు తాళాలు పగులకొట్టి ఉన్నటువంటి ఖరీదైన వస్తువులు, ఆభరణాలు దోచుకపోవడం గమనార్హం. ఈ నాలుగు ఇండ్ల యజమానులు ఇండ్లకు తాళాలు వేసి వేరే ఊర్లకు వెళ్లడం తో దొంగలు ఎవరికి చిక్కకుండా వారు ఇండ్లలో చోరీలు చేసుకొని వెళ్లడం తో గ్రామంలో ప్రజలు భయ ఆందోళన లో కనబడటం విశేషం. ఆయా ఇండ్లలో బంగారం, వెండి, డబ్బులు, ఇతర సామాగ్రి దోచుకొని వెళ్లడం జరిగిందని గ్రామస్థులు చర్చించుకోవడం జరుగుతుంది. దొంగతనాలు జరిగిన విషయాన్ని స్థానిక గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది కి తెలుపడం తో వారు వచ్చి దొంగతనాలు జరిగిన ఇండ్లకు వెళ్లి పర్షిలించి వివరాలు నమోదు చేస్కోవడం జరిగింది. మెనూర్ గ్రామంలో ఒక రాత్రి నాలుగు ఇండ్లలో దొంగతనాలు కావడం తో పోలీస్ సిబ్బంది గస్తి నిర్వహించాలని గ్రామస్తులు కోర్తున్నారు.



## భీష్మ చారి కి కొండా లక్ష్మన్ బాపూజీ మణిరత్న అవార్డు




ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్

మెరుగు భీష్మ చారి కి కొండా లక్ష్మణ్ బాపూజీ మణిరత్నం అవార్డు ఎంపిక అనేక సామాజిక సేవలు చేస్తూ సదా ఆశయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శరీర అవయవ దానాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య చేసి మృతి చెందిన తర్వాత నేత్రాలు శరీర అవయవ దానాలు చేయవచ్చు అనే నమ్మకం కలిగించి ప్రజల్లో చైతన్యం నింపారు సమాజ సేవను గుర్తించి భీష్మ చారి కి కొండా లక్ష్మణ్ బాబూజీ మణిరత్నం అవార్డు పొందిన ఘనత భీష్మ చారి ది స్థానిక వివరాల్లోకి వెళితేఓదెల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ మేరుగు భీష్మ చారి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ శరీర దారులపై విశేష కృషి చేసినందుకు నేతన్న టీవీ ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా భీష్మ చారి కి కొండా లక్ష్మణ్ బాపూజీ మణిరత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 6 హనుమకొండలో జరిగే కార్యక్రమంలో అవార్డు అందజేయనున్నట్టు భీష్మ చారి ఒక ప్రకటనలు తెలిపారు అవార్డు రావడం పట్ల . స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, మేర్గు సారంగం.డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, బాలసాని,సంతోష్, అల్లం సతీష్ , ,నవీన్, అభినందనలు తెలిపారు.

## రఘునాథపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మల్లేష్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 04: మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా కంచనపల్లి గ్రామానికి చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకుడు కొలిపాక మల్లేష్ ను నియమించినట్లు స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు . ఈ సందర్భంగా కొలిపాక మల్లేష్ మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డిల కు నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రమాదకరంగా కరెంట్ పోల్ పట్టించుకోని అధికారులు





ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 04 అక్షరం న్యూస్

ఓదెల గ్రామంలోని జగదాంబ సెంటర్ ప్రధాన రహదారిపై విద్యుత్ పోల్ కింది భాగం పూర్తిగా పగిలిపోయి, ఇనుప రాడ్లు బయటకు కనిపిస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై విద్యుత్ పోల్ ప్రమాదకర స్థితిలో ఉండటంతో ప్రజలు, వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. బలమైన గాలులు, వర్షాల సమయంలో పోల్ కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించకుండా, విద్యుత్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి దెబ్బతిన్న పోల్‌ను మరమ్మతు చేయాలని లేదా కొత్త పోల్‌ను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదకర పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్..



కరీంనగర్/ హుజురాబాద్/ సెప్టెంబర్ 04/అక్షరం న్యూస్:

హుజురాబాద్,జమ్మికుంట పట్టణాల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలుచోట్ల నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద యాదవ కుల బాంధవులు నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి ఉట్టి కొట్టే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.యాదవ కులస్తులు,నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి ఉట్టికొట్టే కార్యక్రమాన్నీ ప్రారంభించారు.చిన్నారుల గోపిక,కృషుడు వేషధారణలతో ఆకట్టుకున్నారు.హుజురాబాద్ పట్టణంలోని 12 వార్డు (ముక్కపల్లి),హుజురాబాద్ మండల పరిధిలోని సింగాపూర్ గ్రామంలో జరిగిన ఉట్టి కొట్టే వేడుకల్లో ప్రణవ్ పాల్గొన్నారు.చిన్నారులతో సరదాగా ఉట్టి వేడుకల్లో పాల్గొని,వారికి ఉత్సాహాన్ని కలిగించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జమ్మికుంట నుండి అబ్బరవేన రాజు యాదవ్,నిర్వహుకులు,యాదవ సంఘ నాయకులు,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గోదావరిఖని చౌరస్తాలో కృష్ణాష్టమి సందడి





జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలతో గోదావరిఖని చౌరస్తా శుక్రవారం సందడిగా మారింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే కార్యాలయం వద్ద ప్రారంభమైన కార్యక్రమాలు అనంతరం చౌరస్తాలో ఉట్లు కొట్టే వేడుకతో ఉత్సాహభరితంగా సాగాయి.శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యత ప్రతిబింబించాయి. ఉట్లు కొట్టే కార్యక్రమం సందర్భంగా యువత ఉత్సాహంగా పాల్గొనగా, చౌరస్తా పరిసరాలు కృష్ణ నామస్మరణతో మార్మోగాయి. వేడుకలను తిలకించేందుకు వచ్చిన ప్రజలతో ఆ ప్రాంతం పండుగ వా తా వ ర ణా న్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి, కౌశిక్ హరి, హరీష్‌రెడ్డి తదితర ప్రముఖులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను కొనసాగించేందుకు దోహదపడతాయని తెలిపారు.



## వీరస్వామి కుటుంబానికి హరీష్ రావు పరామర్శ



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఇటీవల మృతి చెందిన ఏకశిలా ఫోటో స్టూడియో యజమాని చందనాల వీరస్వామి కుటుంబాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ అధినేత తన్నీరు హరీష్ రావు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని ఫోటో స్టూడియోకు వెళ్లి వీరస్వామి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వీరస్వామి కుమారుడు నవీన్ గతంలో హరీష్ రావు వ్యక్తిగత సహాయకుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా నవీన్‌ను పరామర్శించిన హరీష్ రావు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఈనాడు ఫోటోగ్రాఫర్ రాజేష్‌ను కూడా పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఊకే శిరీష హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలి బీజేపీ, ఏబీవీపీ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /సెప్టెంబర్ 4 /అక్షరం న్యూస్–:

చవిటిగూడెం గ్రామానికి చెందిన గిరిజన యువతి ఊకే శిరీష హత్య ఘటనపై బీజేపీ, ఏబీవీపీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం శిరీష చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శిరీష కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకురాలు దొడ్డ అరుణ, బీజేపీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మచేర్ల రాంబాబు, స్టేట్ ట్రైబల్ స్టూడెంట్ ప్రముఖ్ ఖాయం నరేంద్ర, రేషవంత్, వరుణ్, సోయం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి యువతి ఊకె శిరీష హత్యపై భగ్గుమన్న జియస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆరేం ప్రశాంత్

- **జిల్లా బంద్‌కు పిలుపునివ్వకపోవడంపై తీవ్ర ఆగ్రహం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 4 /అక్షరం న్యూస్–:

ములకలపల్లి మండలానికి చెందిన ఆదివాసి ఆడబిడ్డ, నర్సు ఊకె శిరీష అత్యాచారం మరియు హత్య ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న వేళ, ఈ దారుణంపై జియస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిరుపేద గిరిజన బిడ్డ దారుణ హత్యకు గురైతే, ఆమెకు న్యాయం చేయాలని కోరుతూ ఇప్పటివరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బంద్‌కు ఎందుకు పిలుపునివ్వలేదని ఆయన నిలదీశారు.సమాజంలో ఏ చిన్న ఘటన జరిగినా గళం విప్పే ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు మరియు విద్యాసంస్థలు ఒక ఆదివాసి యువతి విషయంలో మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశాంత్ ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన హక్కుల గురించి మాట్లాడే నాయకులు, ప్రజాప్రతినిధులు గిరిజన ఆడబిడ్డల రక్షణ విషయంలో ఇలా ఉపేక్షించడం బాధాకరమన్నారు.ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన అన్యాయం మాత్రమే కాదని, సమగ్ర ఆదివాసి సమాజం యొక్క ఆత్మగౌరవానికి జరిగిన తీరని ద్రోణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని, బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## కూరగాయలను తినలేకపోతున్నారా.. ఈ మార్గాలను ప్రయత్నించండి..

కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వింటూ ఉంటారు. అయితే కూరగాయలను నేరుగా తినడం ఇష్టం లేని వారు చాలామందే ఉంటారు. అలాంటి వారు తమ రోజువారీ ఆహారంలో కూరగాయలను సులభంగా చేర్చుకునేందుకు కొన్ని ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కూరగాయలను బలవంతంగా తినకుండా, నచ్చిన రుచులు, రూపాల్లో ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా వాటిని ఎక్కువగా తీసుకునే అవకాశం ఉంటుంది. రోజుకు తొమ్మిది కప్పుల కూరగాయలు తీసుకోవడం ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి ఉపయోగపడుతుందని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు. కూరగాయలను నేరుగా తినడం కష్టంగా అనిపిస్తే వాటితో జ్యూస్ తయారు చేసుకుని తీసుకోవచ్చు. ఉదాహరణకు టమాటా, క్యారెట్, బీట్‌రూట్‌తో తయారు చేసే జ్యూస్ రుచిగా ఉండటంతో పాటు కూరగాయలను ఆహారంలో చేర్చుకునే సులభమైన మార్గంగా ఉపయోగపడుతుంది.

**జ్యూస్ రూపంలో..**

పుదీనా, కొత్తిమీరతో తయారు చేసే జ్యూస్‌ను కూడా తీసుకోవచ్చు. రోజులో రెండు రకాల కూరగాయల జ్యూస్‌లు తీసుకోవడం ద్వారా గణనీయమైన మొత్తంలో కూరగాయలను ఆహారంలో చేర్చుకోవచ్చు. అయితే జ్యూస్ రూపంలో తీసుకోవడం వల్ల కూరగాయలు తినడం పూర్తిగా భర్తీ చేయకూడదని గుర్తుంచుకోవాలి. కూరగాయలను నేరుగా తినడం ఇష్టం లేని వారిలో చాలామందికి సలాడ్లు మాత్రం నచ్చుతాయి. అలాంటి వారు బొప్పాయి సలాడ్, ఆకుకూరల సలాడ్, దానిమ్మ–కీరదోస సలాడ్ వంటి వాటిని ప్రయత్నించవచ్చు. ఇలా సలాడ్ల రూపంలో కూడా రోజువారీ ఆహారంలో కూరగాయలు, ఇతర పోషక పదార్థాలను సులభంగా చేర్చుకోవచ్చు. సలాడ్లలో కూరగాయలను సహజ రూపంలో తీసుకోవడం వల్ల వాటిలోని పీచు పదార్థాన్ని పొందవచ్చు. అలాగే కూరగాయలలో ఉండే సహజమైన క్రంచ్, తాజాదనం సలాడ్లను మరింత ఆకర్షణీయంగా మారుస్తాయి. కూరగాయలను వండుకుని తినడం ఇష్టం లేని వారికి సలాడ్లు మరో మంచి ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుంది.

## శిరీష మృతి తీరని లోటు.. దోషిని వదిలే ప్రసక్తే లేదు

- మంత్రి పొంగులేటి.
- ఆసుపత్రిని సీజ్ చేయండి..
- యాజమాన్యంపై కేసు నమోదుకు మంత్రి ఆదేశం.
- శిరీషని హత్య చేసిన హంతకుడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం: మంత్రి పొంగులేటి.



బాధిత కుటుంబానికి రూ.5 లక్షల సాయం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ములకలపల్లి /సెప్టెంబర్ 4 /అక్షరం న్యూస్–:

హైదరాబాద్‌లో నర్సుగా పనిచేస్తూ హత్యకు గురైన గిరిజన యువతి ఊకే శిరీష హంతకుడికి చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ములకలపల్లి మండలం చౌటిగూడెంలోని మృతురాలి స్వగృహాన్ని శుక్రవారం ఆయన స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చెక్కుతో పాటు ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి ఘటనా స్థల పరిధిలోని పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శిరీష బస చేసిన వసతి గృహం, పనిచేస్తున్న ఆసుపత్రి భద్రతా లోపాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని, నిబంధనలు పాటించకపోతే ఆసుపత్రిని సీజ్ చేయాలని ఆదేశించారు. కేసు ఎఫ్ఐఆర్‌లో యాజమాన్యం పేర్లను కూడా చేర్చి సమగ్ర దర్యాప్తు జరపాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోనూ చర్చించి బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ విద్యాచందన, ఐటీడీఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో వైభవంగా కృష్ణాష్టమి, వరలక్ష్మీ పూజలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /సెప్టెంబర్ 4 /అక్షరం న్యూస్–:

శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి, శ్రీ వరలక్ష్మీ వ్రత వేడుకలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించగా, తల్లిదండ్రులు విశేష సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ?వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ పోటీలో ప్రతిభ చూపి ఉట్టిని కొట్టిన విద్యార్థి దబ్బా వర్షిత్‌ను పాఠశాల కోశాధికారి గాడి తిరుపతి రెడ్డి ప్రత్యేకంగా అభినందించి, బహుమతిని అందజేశారు.?పాఠశాల కమిటీ అధ్యక్షులు పద్ధం బుజ్జి, ప్రధానోపాధ్యాయురాలు మడకం కమల కుమారి పర్యవేక్షణలో ఆచార్య బృందం ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణంతో సందడిగా మారింది.



## ఊకే శిరీష కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ సెప్టెంబర్ 4 /అక్షరం న్యూస్–:

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఊకే శిరీష అత్యాచారం, హత్య ఘటనపై పలువురు స్పందిస్తున్నారు. ఈ క్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య చౌటుగూడెం గ్రామానికి చేరుకుని శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించారు. శిరీష మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శిరీషకు జరిగిన ఘటనపై న్యాయం జరగాలని, బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరోమణి, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, జిల్లా నాయకురాలు నూపా సరోజిని, యదళ్లపల్లి సావిత్రి, సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, అమర్లపుడి రాము, పాత గుండాలపాడు సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శాత్రబోయిన వెంకటేశ్వర్రావు, పొడియం పెద రవి, కుర్సం ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జులూస్-ఏ-మొహమ్మది ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన డా. నయీమ్ ఖురేషి...





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం సెప్టెంబర్ 04 / అక్షరం న్యూస్ –:


విశ్వకారుణ్యమూర్తి, సర్వ మానవాళికి ప్రవక్త హజరత్ మొహమ్మద్ ముస్తఫాసల్లల్లాహు అలైహి వ సల్లం 1501వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ పవిత్రమైన నెలలో మహమ్మద్ ప్రవక్త గారి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న శుభ సందర్భంగా ఈరోజు రామవరం 14 నెంబర్ మదీనా మసీదు నుండి జూలూసే ఏ మొహమ్మది శాంతియుత భారీ ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ డా. నయీమ్ ఖురేషి ప్రారంభించారు మహమ్మద్ ప్రవక్త జీవిత ప్రయాణంలో కొనసాగించిన వారి విలువైన అంశాలను ర్యాలీలో ముస్లిం సోదరులకు వివరించారు ఈ యొక్క కార్యక్రమంలో ఏ డబ్ల్యూ ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి అమీర్ ఖాద్రి, శమీయుద్దీన్, ఫయీమ్ దాదా, ఖయుమ్, బాబు జానీ,యూసుబ్ బాబా,షఫీ, మసీదు నిర్వాహకులు, మైనారిటీ నాయకులు, మసీదుల ఇమాము సాబులు, మరియు అన్ని మసీదుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లలు తరచూ ఒకే రకమైన అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారా.. అయితే ఆలోచించాల్సిందే..

చిన్నారులు తరచూ జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలతో బాధపడటం చూసి తల్లిదండ్రులు ఆందోళన చెందడం సహజం. ఒకసారి అనారోగ్యం నుంచి కోలుకుని పాఠశాలకు వెళ్లిన కొద్ది రోజులకే మళ్లీ అదే సమస్యలు రావడంతో పిల్లలకు రోగనిరోధక శక్తి తక్కువగా ఉందేమోనని చాలామంది భావిస్తారు. అయితే పిల్లల ఎదుగుదలలో భాగంగా ఇలాంటి ఇన్ఫెక్షన్లు తరచూ రావడం సాధారణమే. కొత్త కొత్త క్రిములను ఎదుర్కొంటూ వారి రోగనిరోధక వ్యవస్థ క్రమంగా అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా ఒకటి నుంచి ఆరు సంవత్సరాల మధ్య వయసున్న పిల్లలకు ఏడాదిలో 6 నుంచి 8 సార్లు శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రావడం సాధారణంగా కనిపిస్తుంది. ప్లేస్కూల్‌కు వెళ్లే పిల్లల్లో ఈ సంఖ్య ఏడాదికి 12 వరకు ఉంటుంది. పిల్లల్లో రోగనిరోధక వ్యవస్థ పుట్టుకతోనే పూర్తిగా అభివృద్ధి చెందదు. వివిధ రకాల వైరస్‌లు, ఇతర క్రిములను ఎదుర్కొంటున్న కొద్దీ అది మరింత సమర్థవంతంగా పనిచేయడం నేర్చుకుంటుంది. ప్రతి జలుబు లేదా వైరల్ జ్వరం శరీరానికి కొత్త క్రిములను గుర్తించి వాటికి వ్యతిరేకంగా రక్షణ కల్పించుకునే ఒక విధమైన అనుభవంగా పనిచేస్తుంది.

### నివసించే పరిసరాల ప్రభావం..

అయితే పిల్లలు నివసించే పరిసరాలు కూడా వారి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో కాలుష్యం వల్ల చిన్నారుల శ్వాసనాళాల్లో నిరంతరం వాపు, చికాకు ఏర్పడతాయి. దీంతో వైరస్‌లు శరీరంలోకి ప్రవేశించే అవకాశం పెరుగుతుంది. దీనికి తోడు జనసాంద్రత ఎక్కువగా ఉన్న తరగతి గదులు, పోషకాహార లోపాలు, రక్తహీనత లేదా విటమిన్ డి లోపం వంటి సమస్యలు కూడా ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల పిల్లలకు తరచూ అనారోగ్యం రావడం ప్రతిసారీ బలహీనమైన రోగనిరోధక శక్తికి సంకేతం కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే తరచూ వచ్చే ఇన్ఫెక్షన్లు తీవ్రంగా ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. పిల్లలు అనారోగ్యంగా లేని సమయంలో వారి సాధారణ ఆరోగ్యం ఎలా ఉంది, ఇన్ఫెక్షన్లు ఎంత తీవ్రంగా వస్తున్నాయి, ఏ భాగాలను పదేపదే ప్రభావితం చేస్తున్నాయి వంటి అంశాలను గమనించాలి. సాధారణ జలుబు వచ్చినప్పటికీ పిల్లలు సాధారణంగా ఎదుగుతూ, బరువు పెరుగుతూ ఉంటారు. పిల్లల బరువు పెరగకపోవడం, ఎదుగుదలలో వెనుకబడటం లేదా కండరాల బలం తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి.



### ఎక్కువ సార్లు పదే పదే ఒకే వ్యాధి వస్తే..

ఏడాదిలో రెండు లేదా అంతకంటే ఎక్కువసార్లు న్యుమోనియా రావడం, పదేపదే చెవి ఇన్ఫెక్షన్లు రావడం, డ్రైనేజ్ అవసరమయ్యే స్థాయిలో ఇన్ఫెక్షన్లు రావడం లేదా శరీరంలో తరచూ పుండ్లు, చీము గడ్డలు ఏర్పడటం వంటి సమస్యలు కూడా పరిశీలన అవసరమయ్యే సంకేతాలుగా పరిగణించాలి. సాధారణంగా తగ్గాల్సిన ఇన్ఫెక్షన్లు ఎక్కువ కాలం కొనసాగడం, చికిత్సకు ఆశించిన స్థాయిలో స్పందించకపోవడం లేదా అసాధారణమైన బ్యాక్టీరియా వల్ల పదేపదే ఇన్ఫెక్షన్లు రావడం కూడా జాగ్రత్తగా గమనించాల్సిన అంశాలు. చిన్న వయసు దాటిన తర్వాత కూడా నోటిలో ఫంగల్ ఇన్ఫెక్షన్ నిరంతరం ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే అండర్ లైయింగ్ ఇమ్యూన్ ప్రాబ్లం ఉందేమోనని వైద్యులు పరిశీలించే అవకాశం ఉంటుంది. పిల్లలకు తరచూ అనారోగ్యం వస్తోందని తల్లిదండ్రులు స్వయంగా మందులు ఇవ్వడం లేదా వెంటనే యాంటీబయాటిక్స్ కోసం ప్రయత్నించడం మంచిది కాదు. అవసరం లేకుండా విస్తృత శ్రేణి యాంటీబయాటిక్స్ వాడటం వల్ల పేగుల్లోని మైక్రోబయోమ్‌పై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది శరీర రక్షణ వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తుంది.

### అన్నింటికీ యాంటీ బయాటిక్స్ వద్దు..

అలర్జిక్ రైనైటిస్ లేదా చిన్నారుల్లో ఆస్తమాను కొన్నిసార్లు పదేపదే వచ్చే జలుబుగా భావించే అవకాశం ఉంటుంది. ఇలాంటి సందర్భాల్లో అసలు కారణాన్ని గుర్తించకుండా యాంటీ బయాటిక్స్ వాడటం సమస్యను పరిష్కరించదని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు తరచూ అనారోగ్యం వస్తున్నట్లు అనిపిస్తే ఒకసారి పిల్లల వైద్యుడితో సమగ్రంగా పరీక్ష చేయించడం మంచిది. అవసరాన్ని బట్టి రక్తహీనత కోసం రక్త పరీక్షలు, ఇమ్యునోగ్లోబులిన్ స్థాయిల పరిశీలన, అలర్జీలకు సంబంధించిన పరీక్షలు, టీకాల చరిత్రను పరిశీలించడం వంటి అంశాలను వైద్యుడు సూచించే వీలు ఉంటుంది. పిల్లల ఆరోగ్యానికి ప్రాథమిక జాగ్రత్తలు కూడా ఎంతో ముఖ్యం. అన్ని అవసరమైన టీకాలు సకాలంలో వేయించడం, ప్రతి సంవత్సరం ఫ్లూ టీకా అవసరమా అనే విషయాన్ని పిల్లల వైద్యుడితో చర్చించడం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉండే ఇంటి ఆహారాన్ని అందించడం, చేతుల పరిశుభ్రత పాటించడం వంటి అలవాట్లు ఉపయోగకరంగా ఉంటాయి. అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకునేంత సమయం ఇవ్వకుండా వెంటనే రద్దీగా ఉండే తరగతులకు పంపకుండా ఉండటం కూడా మంచిది. చాలా మంది పిల్లల్లో చిన్న వయసులో తరచూ వచ్చే ఇన్ఫెక్షన్లు కాలక్రమేణా తగ్గుతాయి. కొత్త క్రిములను ఎదుర్కొంటూ వారి రోగనిరోధక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుంది. అయితే ఇన్ఫెక్షన్లు అసాధారణంగా తీవ్రంగా ఉండటం, పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపడం లేదా పదేపదే తీవ్రమైన సమస్యలకు దారితీయడం వంటి సందర్భాల్లో మాత్రం ఆలస్యం చేయకుండా పిల్లల వైద్యుడిని సంప్రదించడం అవసరం.